

# HAPPY BIRTHDAY

## BURRA SANJAY KUMAR




# తెలంగాణ క్యాపిటల్

ఆదివారం
27.10.2024


### సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన విద్యార్థి నేత

| | | | |
|---|---|---|---|
| కళాశాల స్థాయి నుంచే విద్యారంగ సమస్యలపై రణం | పదేండ్లుగా సామాజిక కార్యక్రమాలతో చేరువా | విద్యార్థులకు బ్యాగులు, దుప్పట్లు, పరీక్ష సామగ్రి పంపిణీ | సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి |
| విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం | బీఎస్‌కే ఫౌండేషన్ ద్వారా విస్తృత సేవలు | అనాథలు, దివ్యాంగులకు అండగా ఉండాలనే ఆశయం | |

డ్రగ్స్, ర్యాగింగ్, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతో అనుబంధం

# సమాజహితుడు.. మన సంజయుడు



## స్ఫూర్తిగా నిలుస్తున్న ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్ కుమార్

(తెలంగాణ క్యాపిటల్, హైదరాబాద్ బ్యూరో)

సమస్యలు అనుభవించే వాళ్లు.. వారిని చూసి చలించే వాళ్లు ఈ లోకంలో ఎందరో ఉన్నా.. వాటికి ఎదురొడ్డి పోరాడే వారు కొందరే ఉంటారు! ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా సమస్య పరిష్కారానికి నడుంబిగించేవాళ్లు నూటికో.. కోటికో ఒక్కరే ఉంటారు! అలాంటి వాళ్లే.. జనాలకు నాయకులవుతారు.. ముందుండి నడిపే సారథులవుతారు! అలాంటి కోవకే చెందుతారు మన నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, బీఎస్ కే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బుర్ర సంజయ్ కుమార్! సామాన్య కుటుంబంలో జన్మంచి.. కళాశాల స్థాయి నుంచే విద్యారంగ సమస్యలపై పోరు సలిపి విద్యార్థి నేతగా ఎదిగి.. విద్యార్థిలోకంలోనే తనదైన గుర్తింపు పొందారు. ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తిని అక్షరాలా పాటిస్తూ తాను స్థాపించిన ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవలో పాలుపంచుకుంటున్నాడు. అవగాహన సదస్సుల ద్వారా సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు దోహదపడుతున్నాడు. పాత కరీంనగర్.. ప్రస్తుత సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి  చెందిన బుర్ర సంజయ్ కుమార్ చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నాడు. 2008లో ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అగ్రహారంలో ఉన్న ఎస్ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరినప్పటి నుంచే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చూసి కలతచెందేవాడు. విద్యార్థులకు నాణ్య మైన విద్య, సరైన మౌలిక వసతులు అందాలనే సంకల్పంతో అప్పటి నుంచే విద్యారంగ సమస్యలపై ఉద్యమం మొదలు పెట్టాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంగా సమకాలీన అంశాలపై పట్టు సాధించి, అంచెలంచెలుగా విద్యార్థి నేతగా ఎదిగాడు. డబ్బు విలువ తెలిసిన ఆయన, కళాశాల స్థాయి లోనే ఓవైపు చదువుకుంటూ మరోవైపు చిన్నచిన్న పనులు చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండేవాడు. సమస్యలపై పోరాడేందుకు తోటి విద్యార్థుల్లో చైతన్యం రగిలించాడు. తన నాయకత్వ లక్షణాలను గుర్తించిన విద్యా ర్థులు అతడిని ఎస్ఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు 2009లో అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. సంజయ్ పోరాట పటిమను చూసి అప్పటి టీడీపీ నాయకు లు అతడికి టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారు. అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడి హోదాకు చేరుకున్నారు.

# తెలంగాణ క్యాపిటల్

ఆదివారం
27.10.2024










# సమాజహితుడు..
# మన సంజయుడు

## HAPPY BIRTHDAY
## BURRA SANJAY KUMAR



### స్ఫూర్తిగా నిలుస్తున్న ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్ కుమార్

### సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా చైతన్యం

విద్యార్థులు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోకుండా సంజయ్ కుమార్ వివిధ అవగాహన సదస్సులు నిర్వహించాడు. ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టేందుకు విషేశంగా క్రుషి చేశాడు. ర్యాగింగ్ వద్దు, స్నేహమే ముద్దు అంటూ విద్యార్థుల్లో అవగాహన కల్పించాడు. రహదారి ప్రమాదంలో తమవాళ్లను కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాల దయనీయ పరిస్థితులను వివరిస్తూ రోడ్డు భద్రతపై యువత, విద్యార్థులు, కళాశాల, పాఠశాలల యాజమాన్యాలు, వాహనాల డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాడు. మద్యం వల్ల కలిగే అనర్థాలపై వివిధ గ్రామాల్లోనూ చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. విద్యార్థుల రోజువారీ జీవితంలో తమ భద్రతకు పోలీసు సేవలను ఎలా వినియోగించుకోవాలో తెలుపుతూ షీ టీమ్స్‌పై అవగాహన కల్పించాడు. సీజనల్ వ్యాధుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని చైతన్యం కలిగించే ప్రయత్నం చేశాడు. పరిసరాల పరిశుభ్రతపైనా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నిత్యం సమాజాన్ని చైతన్యం చేస్తే జర్నలిస్టు భద్రంగా ఉండాలని కరోనా సమయంలో జాగృతపరిచాడు. బాల కార్మిక వ్యవస్థను అతం చేద్దాం.. బాలలందరినీ బడికి పంపిద్దాం.. వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుదామని పిలుపునిస్తూ బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాడు. అనేక సామాజిక సమస్యలపై ప్రజలు, విద్యార్థుల్లో చైతన్యం, అవగాహన కలిగించేందుకు కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశాడు. పాఠశాలలు, కళాశాలలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించేందుకు పాటుపడ్డాడు.




### సమాజ సేవే లక్ష్యంగా బీఎస్‌కే ఫౌండేషన్

ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవాలన్న సంకల్పంతో బుర్ర సంజయ్ కుమార్ సొంతంగా బీఎస్‌కే ఫౌండేషన్ స్థాపించాడు. సమాజంలో నలుగురుకి చేతనైన సాయం చేయాలని భావించి సామాజిక సేవకు నడుం బిగించాడు. ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురికి చేయూతనందించాడు. 5 వేల మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించాడు. 40 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్లు పంపిణీ చేశాడు. ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో బోరు మోటర్లు బిగించాడు. సంక్షేమ వసతి గృహాల్లో దుప్పట్లు పంపిణీ చేశాడు. సుమారు 500 మందికి పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, వారికి కావాల్సిన ఇతర వస్తువులు అందించాడు. వివిధ గ్రామాల్లో యువకులను ఆటల్లో ప్రోత్సహించేందుకు క్రికెట్ కిట్లు, ఇతర స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశాడు. చదువుకోలేని స్థితిలో ఉన్న ఓ లంబాడా విద్యార్థిపై ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనాన్ని చూసి చలించి రూ.6వేల సాయం చేయడంతో పాటు మరికొందరితో సాయం చేయించేలా కృషి చేశాడు. తన స్వగ్రామం కల్లేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల విలువజేసే స్కూల్ బ్యాగులు పంపిణీ చేశాడు. ఇంట్లో ఎవరైనా చనిపోయినవారి పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచాడు. యువకులను, విద్యార్థులను చైతన్యవంతులను చేసి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేలా స్ఫూర్తి నింపాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థుల చదువులకు చేయూతనందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతూ అందరికీ స్ఫూర్తినిస్తున్నాడు.

### రాష్ట్రమంతా గుర్తింపు

ఓవైపు విద్యార్థి నేతగా విద్యారంగ సమస్యలపై పోరాడుతూ, మరోవైపు సామాజిక వేత్తగా ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ బుర్ర సంజయ్ కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా ముఖ్యంగా విద్యార్థులతో అనుబంధాన్ని పెంపొందించున్నాడు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ వేదిలకపై ఆయన ప్రసంగాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఎక్కడ సమస్య ఉన్నదని తెలిసినా అక్కడికి వెంటనే వెళ్లి విద్యార్థుల తరపున గళమెత్తేవాడు. ఇలాంటి ఎందరికో తలలో నాలుకలా మారాడు.

### చంద్రబాబుతోనూ సాన్నిహిత్యం

బుర్ర సంజయ్‌కుమార్‌కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఆయన సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. చాలా సందర్భాల్లో చంద్రబాబుతో కలిసి నడిచారు. ముందు నుంచి కూడా సంజయ్‌కి చంద్రబాబు అంటే ఎంతో అభిమానం. భవిష్యత్తులోనూ ఆయననే ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో ఎదగాలన్నది సంజయ్ కోరిక.

### విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

నేను చిన్నప్పటి నుంచీ విద్యార్థుల సమస్యలను దగ్గరగా చూడడమే కాకుండా అనుభవించినవాడిని. కళాశాల స్థాయి నుంచే విద్యార్థుల తరపున పోరాటం మొదలుపెట్టిన. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి చాలా విషయాలు గమనించి వివిధ సమస్యలతో బాధపడుతున్న వారిని చూసి కలత చెందిన. అన్ని జిల్లాల్లోనూ విద్యార్థుల తరపున పోరాడి వారి సమస్యల పరిష్కారం కోసం పాటు పడడం నాకెంతో గర్వంగా ఉంటుంది. ఇతరులకు ఉపయోగపడే పనులు చేయాలనే భావనతో మొదటి నుంచే సేవా కార్యక్రమాలు చేసేవాడిని. బీఎస్ కే ఫౌండేషన్ ను స్థాపించి దాని ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతున్నాను. ఇతరులకు సాయం చేస్తే చాలా సంతృప్తి ఉంటుంది. ఇకముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురికి చేయూతనిస్తా. అనాథలకు, అభాగ్యులకు అండగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నా. విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నా పోరాటం కొనసాగుతుంది.

- బుర్ర సంజయ్ కుమార్, ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, బీఎస్‌కే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు





# సమాజహితుడు.. మన సంజయుడు..





















## పేరు : బుర్ర సంజయ్ కుమార్

తల్లిదండ్రులు : సత్యవతి, రాజేందర్

స్వగ్రామం : కల్లేపల్లి, బెజ్జంకి మండలం, సిద్దిపేట జిల్లా

పుట్టిన తేదీ: 27.10.1990

ఆఫీస్ నంబర్: 7207171234,

సెల్ నంబర్: 7842823456

ఈమెయిల్ :
sanjaikumarburra@gmail.com

